మా.నీ.మ

# వ్యోమనారి

విమానం దిగుతూ విజిటర్స్ లాంజ్‌లోకి చూసేను. ఎంతోమంది తమ బంధువులకు, మిత్రులకు, స్వాగతం చెప్పటానికి వచ్చేరు.

అందరి ముఖాల్లోను ఆనందం. బహుశ తమవాళ్ళను చాలాకాలం తర్వాత కలుసుకున్నందుకు కాబోలు.. దిగుతున్న వాళ్ళని చూస్తూ చేతులు, రుమాళ్ళు, ఊపుతున్నారు. అంతమందిలో ఒక్కరైనా తెలిసిన వాళ్ళుంటే బాగుండుననే చిన్న ఆశ... నేను కూడ చేయి ఊపాను.

నాకు తెలుసు నాకోసం ఎవ్వరూ రారు.. ఎలా వస్తారు?

ఎక్కడో ఆంధ్ర దేశంలోని మారుమూల పల్లెటూర్లో వున్న మావాళ్ళ నాకు స్వాగతం చెప్పటాన్కి ఢిల్లీ వరకు రాలేరని.

యింతకీ... యింతదూరం రావటానికి మాత్రం ఎవరున్నారు?

అమ్మ... ముసలిదైపోయింది. చెల్లెళ్ళిద్దరికీ పక్కనున్న బస్తీయే తెలియదు.

కస్టమ్స్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుని బయటకు వచ్చేసరికి ఎదురుగా....

నవ్వుతున్న ముఖం...

తెలుగు ముఖం...

తెలిసిన ముఖం...

"హల్లో రవీ... అంటూ ఆనందంగా చేతులు చాచేను. రవి నాకొలీజిమెట్.

'హల్లో కృష్ణా... హౌ ఆర్‌యు?" ఆనందంగా గ్రీట్ చేశాడు. నా సూట్‌కేసు పట్టుకుని కేంటీన్‌వైపు దారి తీశాడు.

"యింకో పది నిముషాల్లో బోంబేనుండి విమానం వస్తుంది. దానిలో మా మరదలు రావాలి. ఆవిడగారికోసం చూస్తూ వుంటే ముందు నువ్వు కనిపించావు. కాసేపుచూసి వెళ్దాంపద... అన్నట్లు... మీ వాళ్ళెవరూ రారా?"

లేదన్నట్లు తలవూపాను.

నెక్ట్స్ ఫ్లైట్‌లో వాళ్ళ మరదలు రాలేదు.

"బిజినెస్ పనిమీద వచ్చేను. ఈవిడగారు కాస్త బోంబే వెళ్ళిపోయింది. యింక ఉన్ననాళ్లు రోజులూ హోటల్లోనే ఉండాలి కాబోలు... అన్నట్లు నీ ప్రోగ్రాం ఏమిటి?"

"రేపు సాయంత్రం హైదరాబాదు. ఎల్లుండి మా వూరు"

"సరే... నేనున్న లాడ్జిలోనే నీకు రూమ్ బుక్ చేస్తాను. పద"

టాక్సీలో కూర్చుని ఎన్నో విషయాలుమాట్లాడుకున్నాము.

ఇండియా గురించి, పాత ఫ్రెండ్సుని గురించి, నేనడుగుతూ వుంటే...

అమెరికాలో నారిసెర్చి గురించి, ఉద్యోగం గురించి అతను ప్రశ్నలు వేశాడు.

* * *

సంజీకి, విజ్జీకి అమెరికానుండి బోలెడు ప్రజెంటేషన్సు తెచ్చేను.

అమ్మకే ఏంకొనాలో తోచలేదు. యిక్కడే ఏదైనా మంచి చీరె తీసుకుంటే బాగుంటుందని షాపింగుకి బయలుదేరాను.

రకరకాల మనుషులు, రకరకాల భాషలమధ్య... తెలుగు... అందునా తెలిసిన కంఠం.

ఆశ్చర్యంగా అటు చూశాను.

యిద్దరమ్మాయిలు... బట్టలు బేరం చేస్తున్నారు.

అందులో ఆ షోగ్గా తయారయిన అమ్మాయి...

"లక్ష్మీ..." ఆనందంగా చిన్నకేక వేశాను.

లక్ష్మిమాట్లాడలేదు. అయోమయంగా యిటూ అటూ చూస్తుంది.

"యిదేమిటి? యిక్కడికెప్పుడొచ్చేవు? ఎవరెవరు వచ్చేరు?

"నువ్వా కృష్ణా?" అంది. ఆ కళ్ళల్లో భయంమాత్రం పోలేదు.

అవన్నీ నేనుపట్టించుకోలేదు. నాకు చాలా ఆనందంగా వుంది. యింకో మూడు రోజుల వరకు... అంటే యింటికి వెళ్ళేవరకు ఎవ్వరూ తెలిసిన వాళ్ళు కనిపించరేమో అనుకున్నాను. అటువంటిది ప్లెయిన్ దిగగానే మిత్రుడు... యిప్పుడు లక్ష్మి...

"అబ్బ... నాకెంత ఆనందంగా వుందో తెలుసా? పద... అలావెళ్లి మాట్లాడుకుందాం"

"వద్దుకృష్ణా... నేను తొందరగా వెళ్ళాలి..."

"అదేమిటి? వుండువస్తున్నా. నీతో చాలా మాట్లాడాలి..." అర్జెంటుగా బిల్ పేచేసి పాకెట్ తీసుకుని లక్ష్మిని, ఆ అమ్మాయిని బలవంతంగా బయటకు తీసుకెళ్లి టాక్సీలో కూర్చోబెట్టాను.

"ఎక్కడికి కృష్ణా? నేను అర్జెంటుగా వెళ్ళాలి..."

'మారూమ్‌కి. సారీ అండీ... లక్ష్మిని చూచిన ఆనందంతో మిమ్మల్ని పరిచయం చేసుకోలేదు. బహుశ లక్ష్మి స్నేహితులు కాబోలు. నమస్తే..."

"నమస్తే" అంది ఆ అమ్మాయి.

లక్ష్మిని ఎన్నో ప్రశ్నలు వేస్తున్నాను. ఆ ఊ అంటూ సమాధానం యిస్తూంది.

రూమ్‌కి తీసుకుని వెళ్ళి కూర్చోమని చెప్పి, బోయ్‌ని పిలిచి మూడు టీలకు ఆర్డరిచ్చాను.

యింతలో రవి వచ్చి లోపల ఆడవాళ్లను చూచి వెనుకకు అడుగు వెయ్యబోయేడు.

"రా రవీ... మనవాళ్ళేలే. లక్ష్మి అనీ... నాచిన్ననాటి స్నేహితురాలు..."

నేనింకా ఏదో అనబోతూ వుండగానే రవి నమస్కారం పెట్టబోతూ లక్ష్మి ముఖంలోకి చూచి ఆగిపోయేడు.

"మీరు... మీరు శ్రీలక్ష్మికదూ...?"

లక్ష్మిముఖం వివర్ణమయింది. ఆ ప్రక్కనున్న అమ్మాయి కూడా ముఖం త్రిప్పుకుంది.

"ఒరేయ్. నీతో మాట్లాడాలి. నారూమ్‌కి రా..." బలవంతంగా నాచేయి పట్టుకుని ఈడ్చుకుని పోయాడు.

"ఏమిటిది? నీకేమైనా మతుందా లేదా? అవతల ఆడవారున్నారనే జ్ఞానంకూడాలేకుండా..." కోపంతో రవి చెయ్యి విడుపించుకుంటూ అడిగాను.

"నాకుకాదు మతి పోయింది. నీకు.. ఆవిడని పట్టుకుని నీ స్నేహితురాలంటావేటి?"

"బాగుంది. లక్ష్మి నా స్నేహితురాలే. చిన్నతనంలో... మావూళ్లో... ఒకే బడిలో చదువుకున్నాం. కలిసి ఆడుకున్నాం..."

"ఆవిడిప్పుడేమిటో తెలుసా?... నాలుకు సంవత్సరాలై యిండియా వదిలి పెట్టిన నీకేం తెలుస్తుందిలే... ఆమె... ప్రఖ్యాత సెక్స్‌నటి... దక్షిణాపథాన్నంతటినీ ఉర్రూతలూగిస్తున్న... శ్రీలక్ష్మి"

"షటప్... ఎవర్ని చూచి ఎవరనుకున్నావో?"

"నువ్వే అనుకుంటున్నావు. నేను శ్రీలక్ష్మి అనగానే తలవూపిందా లేదా?"

నాతల తిరిగి పోయింది. వెంటనే నా రూమ్‌కి

**విజ్జిని, సుజీని తీసుకుని పట్నం బయలుదేరాను ఏదైనా సినిమా చూపిద్దామని. తీరా టిక్కెట్లు తీసుకున్న తరువాత అక్కడున్న వాల్‌పోస్టర్లు చూచేను. తలతిరిగి పోయింది. దానికితోడు చుట్టూవున్న వాళ్ల కామెంట్సు...**

పరుగెత్తాను.

అప్పుడే టీ తెచ్చిన బోయ్ రూమ్‌లో ఎవరూ లేక పోవ పోవటం చూసి వెనుతిరగబోయేడు. మళ్లీ నన్నుచూచి టీపాయ్‌మీద ట్రే పెట్టబోతూ అక్కడ ఎగురుతున్న ఒక కాగితాన్ని నాకందించాడు.

కృష్ణే...

ఈ ఢిల్లీలో నన్నెవ్వరూ పోల్చుకోలేరనుకుని ధైర్యంగా షాపింగ్‌కి బయలు దేరాను.

''సారీ...

* * *

నేను నచ్చేనన్న సంబరంలో అమ్మ వంటింట్లో కూర్చుని ఏవేవో పిండివంటలు చేస్తూంది. సుజీ అమ్మకి సాయం చేస్తూంది.

నేను వచ్చిన పని చెప్తే అమ్మ యింత సంబరంగా వుంటుందా...?

''అన్నయ్యా? ఏమిటాలోచిస్తున్నావు?''

''కూర్చో విజ్జీ. ఏమిటి విశేషాలు?''

అప్పటికే చాలా విశేషాలు చెప్పేసింది విజ్జి.

మారిన ఊరు గురించి, మారని మనుషుల గురించి...

మారని దేశం గురించి, మారిన విలువల గురించి...

చిన్ననాటి స్నేహితుల గురించి... ఎవ రెక్కడున్నారో... ఏం చేస్తున్నారో ఒక్కొక్కళ్ళకీ ఎంతమంది పిల్లలో...

కాని... అందులో లక్ష్మిని గురించి కాని, వాళ్ళన్నయ్య



నారాయణని గురించికాని ప్రసక్తిలేదు. కావాలనే దాటవేస్తున్నట్లు కనిపించింది.

"అబ్బ... యింతమంది గురించి చెప్తున్నావు. లక్ష్మి, నారాయణ, వాళ్ళగురించి చెప్పవేం?" విసుగ్గా అడిగేను.

లక్ష్మి మాట్లాడలేదు.

కాసేపుండి లోనికి వెళ్లింది. కొన్ని పత్రికలు తెచ్చి నాముందు పడవేసింది.

"నీకు కాలక్షేపంగా వుంటుందని క్లబ్బునుండి తెప్పించానన్నయ్యా.

సినిమా బొమ్మలుచూడు..."

మాట్లాడకుండా చూడటం మొదలెట్టాను. ఎక్కడ చూచినా 'ఆంధ్రసెక్స్‌బాంబ్' శ్రీలక్ష్మి అర్ధనగ్న చిత్రాలు, అసహ్యకరమైన ఫోజులు...

కాసేపు పోయేక విజ్జి మళ్లీ వచ్చింది.

వాలుకుర్చీ ప్రక్కనే క్రిందను కూర్చుని చెప్పసాగింది... పై దేశంనుండి వచ్చిన అన్నయ్యకు...

మారుతున్న దేశం గురించి... పేరుకున్న దరిద్రం గురించి...

రాజకీయాల గురించి. నాయకుల గురించి,

ఆంబోతులమధ్య నలిగిపోయిన బడుగు వర్గం గురించి...

హత్యను ఆత్మహత్యగా నిలబెట్టిన నారాయణ చావుగురించి...

అనాధ అయిన లక్ష్మి హఠాత్తుగా మాయమవటం గురించి...

తిరిగి కొన్నాళ్ళకు సినీ నటిగా ప్రత్యక్షమవగానే...

అయ్యో... ఊరి ఆడపడుచు.. అక్కడికెలా చేరింది? అని ఆశ్చర్యపోయిన పెద్దల గురించి.

"ఛీ... ఛీ... దీనికి సిగ్గూ, శరమూలేదు. అంటూ ఆక్రోశించిన గ్రద్దలగురించి... మసిపూసి మారేడుకాయ అనిచెప్తే... నమ్మినట్లు నటించిన పిన్నలగురించి... యింతమంది యిన్నివిధాలుగా అనుకున్నా అన్యాయమైపోయిన అతివ బ్రతుకు గురించి...

అన్నీ చెప్పింది... వివరంగా.

నాచేతిలోని పుస్తకాలు జారి పోయేయి.

గదిలో చీకటులు ముసురుకున్నాయి.

ఆలోచిస్తూ అప్రయత్నంగా అన్నాను.

"లక్ష్మి... అలా అవకూడదు..."

విజ్జి నావైపు ఆశ్చర్యంగా చూచింది.

*  *  *

విజ్జిని, సుజీని తీసుకుని పట్నం బయలుదేరాను ఏదైనా సినిమా చూపిద్దామని.

తీరా టిక్కెట్టు తీసుకునిన తరువాత అక్కడున్న వాల్‌పోష్టర్లు చూచేను. తలతిరిగి పోయింది. దానికి తోడు చుట్టూవున్నవాళ్ల కామెంట్సు... సినిమాల్లో, నాటకాల్లో ఎంతోమంది వేషాలు వేస్తువుంటారు. రకరకాల వేషాలు. అందరి సంగతీ వేరు. తెలిసిన వాళ్ల సంగతి వేరు.

సిన్మాలో డాన్సులు వచ్చినప్పుడల్లా ఈలలు, చప్పటు

ఁ...

ఉండలేక విజ్జితో చెప్పి బయటకు వచ్చేశాను.

"ఏంసార్ మంచి డాన్సవుతుంటే వచ్చేశారు?" సిగరెట్ యిస్తూ వెకిలిగా నవ్వాడు కిల్లీ కొట్టువాడు.

నేనూ ఒక వెర్రినవ్వు పారేసి దూరంగా వచ్చినిల్చున్నాను... సిగరెట్ కాలుస్తూ...

. . . . . .

"విజ్జీ... లక్ష్మి ఎందుకో స్కూలుకి రావటంలేదు. యింటివైపు వెళ్ళినా కనిపించలేదు. ఒకసారివెళ్ళి తెలుసుకునిరా..."

విజ్జి తుర్రుమని వెళ్లింది. మళ్లీ అట్నుంచివచ్చి నాతో మాట్లాడకుండా లోనికి పరుగెత్తింది.

కాసేపు పోయేక అమ్మవచ్చింది.

"ఏంటమ్మా..."

"లక్ష్మి... ఈడేరిందటరా..."

"ఏమిటమ్మా! అనబోయి విషయం అర్ధమయి తలపంకించేను.

అమ్మ వెళ్ళిపోయింది.

మా పక్కింటి వాళ్ళ అమ్మాయి పెద్దమనిషి అయినప్పుడు జరిగిన హడావుడి గుర్తు వచ్చింది.

పాపం లక్ష్మి... రెండేరెండు పరికిణీలు. అవీ చిరుగులు కుట్టినవి వేసుకుని స్కూలుకి వస్తుంది. యిప్పుడెలా?

"అమ్మా... పిల్చేను.

విషయం చెప్పి వందరూపాయలు అడిగేను.

ఆ సాయంత్రమే పట్నంవెళ్ళి ఒక పరికిణీ, జాకెట్టుకు సరిపోయే గుడ్డ... రెండు వోణీలను కొన్నాను.

యిప్పుడెందుకు కృష్ణా యివి?" నారాయణ అన్నాడు కన్నీళ్ళతో

"లక్ష్మి... ఆడపిల్ల..." మారు మాట్లాడకుండా తీసుకున్నాడు.

. . . . . .

"కొట్టండిరా... ముండ..."

హఠాత్తుగా ఊహల్లోంచి లేచి ప్రక్కకు చూశాను.

ఎవరో కొంటెకుర్రాళ్ళు.

ప్రక్కనున్న వాల్‌పోష్టర్లపై పేడముద్దలు, రాళ్ళు విసురుతున్నారు.

నామనస్సు చికాగ్గా అయిపోయింది.

. . . . . .

"అమ్మో..." అరిచింది లక్ష్మి...

మడమనుండి రక్తం స్రవిస్తూంది.

"రాస్కెల్ ఎవ్రడావాడు?" అరుచుకుంటూ వెళ్ళి ఒకడి షర్టు గట్టిగా పట్టుకుని ఆ చెంపా ఈ చెంపా వాయించేను.

గుంపు చెదిరి పోయింది.

లక్ష్మి నెమ్మదిగా లేచి కుంటుతూంది.

చప్టన దాడిని వదిలి లక్ష్మివైపు పరుగెత్తాను.

"దెబ్బ బాగాతగిలిందా? పద ఆసుపత్రికి..."

*  *  *

పత్రిక వాడిచ్చిన అడ్రెస్ తీసుకుని నెంబర్లు చూసుకుంటూ నడుస్తున్నాను.

ఒక యింటి ముందాగి, ఘూర్కాకి విజిటింగ్ కార్డు అందించేను.


లోనికి తీసుకుని రమ్మన్నారు సార్... ఒక నౌకరు సంభ్రమంగా పరుగెత్తుకొని వచ్చి, నాచేతిలోని బాగ్ అందుకున్నాడు.



## వాతావరణం

"మీ ఆయనున్నారా?"
అడగింది పక్కింటి పార్వతి.
"లేరు" చెపింది వర్ధనమ్మ.
''ఎప్పుడొస్తారూ'' అడిగింది పార్వతి.
"రామన్న 24 గంటల్లో రావొచ్చు" చెప్పింది వర్ధనమ్మ.
"ఇంతకీ ఆయనేం చేస్తుంటారు"
"వాతావరణ విభాగంలో పని చేస్తున్నారు" చెప్పింది వర్ధనమ్మ.

—గడ్డం వెంకటేశ్వర్లు
(కందుకూరు)





## చావు

"ఏమేవ్ మాట" అర్ధరాత్రితిపూట మాంఛి నిద్రలో వున్న భార్యని లేపి అన్నాడు గుర్నాధం.

"అబ్బా..ఏమిటండీ" అంది విసుగ్గా భార్య

"కొద్దికొద్దిగా చావడం మంచిదా? ఒకేసారి చావడం మంచిదా?" అడిగాడు గుర్నాధం.

"ఒకేసారి చావడం మంచిది" చిరాగ్గానే సమాధానం చెప్పింది భార్య.

"అయితే ఆ రెండో కాలుకూడా నా మీద వెయ్యి" అని పడుకున్నాడు గుర్నాధం.

—కె. వెంకటరామ అక్కయ్య
(నెల్లూరు)

ఎదురుగా నున్న హాల్లో ఎవరో చాలమంది వున్నటున్నారు.

ప్రక్కనున్న యింకో గదిలోనికి తీసుకుని వెళ్ళి కూచోబెట్టాడు.

లోనుండి కూల్ డ్రింక్సు తీసుకుని వచ్చి యిచ్చేడు.

కాసేపటి తర్వాత వచ్చింది లక్ష్మి. అందర్నీ పంపించివేసి...

"కృష్ణా.. నువ్వేనా?"

"ఏం అంత పోల్చుకోలేకుండా వున్నానా? నేనేమీ మారలేదే?"

అవును కొంతమంది దేశదేశాలు తిరిగినా మారరు. కొంతమంది మారవలసి వస్తుంది. పరిస్థితుల వల్ల..."

"ఈ బిజినెస్ బాగున్నట్లుందే. ఎన్ని సినిమాల్లో బుక్ అయేవు?

"పదిహేను..."

"అవును. యిప్పుడు నిన్నడిగే వాళ్ళెవరూ లేరుకదా?"

"నిజమే. ఉన్న ఒక్క అన్నయ్య పోయేడు. అడిగేవాళ్ళే కాదు ఆదుకునే వాళ్ళుకూడా లేరు..."

"నిన్నాకళ్ళు ఆదుకోవటమేమిటి? నీకేం తక్కువైందని. పెద్దబంగళా, ఘుర్కా, కారు, ఫ్రిజ్..."

"అన్నీ వున్నాయి. అసలు లేదు. సంఘంలో గౌరవ ... పరువు... ఏవీలేవు.

యిదివరకు ఏమీ లేనప్పుడు ఆ పల్లెటూళ్లో లక్ష్మంటే అందరికీ అభిమానం ఉండేది. ప్రేమ వుండేది. నిర్భయంగా ఊరంతా తిరిగేది. యిప్పుడిన్నివున్నా ఈ శ్రీలక్ష్మికి కాలుబయట పెట్టటం భయం. కారులో వెళ్తున్నా రాళ్లుపడతాయి, వెక్కిరింతలు, వేళాకోళాలు..."

ఆమె కన్నుల్లో నీరు చూచి అప్పటి వరకు తెచ్చిపెట్టుకున్నకోపం కరిగిపోయింది.

"లక్ష్మి..." అంటూ తలమీద చెయ్యివేశాను.

వలవల ఏడ్చింది.

ఆ రోజు అన్ని ప్రోగ్రాములు కాన్సిలు చేసుకుని నాతోనే మాట్లాడుతూ కూర్చుండి పోయింది. ఎన్నిచెప్పినా తన నావూరునుండి బయటకు తెచ్చిన దుండగులెవరో ఏవర్గంవారో చెప్పలేక పోయింది.

రాత్రి భోజనాలయేయి. స్వయంగా వండిపెట్టింది.

బాల్కనీలో కుర్చీలు వేసుకుని కూర్చున్నాము.

నా ఆలోచనల్ని ఒక కొలిక్కి తెచ్చుకుని పిల్చాను.

"లక్ష్మి..."

"....."

"నాతో వచ్చేస్తావా?"

"ఏమిటీ?"

"అవును నేనెలాగూ స్టేట్స్‌లో సెటిల్ అయిపోదామని అనుకుంటున్నాను. యింకో రెండు నెలలుంటానిక్కడ. సుజీకి, విజ్జీకి అమ్మచూసిన సంబంధాల్లో మంచివి చూసి, పెళ్ళిచేసేస్తాను ఈలోగా..."

"మరి... మరి... అమ్మ"

"అమ్మని మామయ్య దగ్గరకు పంపించేస్తాను. నెలకు అయిదువందలు పంపిస్తానంటే వప్పుకున్నాడు..."

నెమ్మదిగా అన్నీ నచ్చ చెప్పేను.

లక్ష్మి వప్పుకుంది.

* * *

నిశ్చింతగా కళ్ళుమూసిన నాకు కళ్ళముందు రోజీ, పిల్లడూ కనిపించేరు. ఈదేశం వచ్చిన దగ్గరనుండీ బలవత్తాన వాళ్ల ఆలోచనలనుపక్కకు నెట్టేను... యిప్పుడు అన్ని ప్రాబ్లమ్స్ సాల్వ్ అయినట్లే.

విజ్జీ, సుజ్జీల పెళ్ళిళ్లయేవరకు విషయం బయటపడకూడదు.

అమ్మగోల పెడ్తుంది. అసలిప్పటికే అడుగుతూంది. 'నాయనా కృష్ణా... బోలెడు సంబంధాలొస్తున్నాయి. తొందరగావచ్చి పెళ్ళి చేసుకోరా అని...'

'నేనక్కడే ఉండి పోతానంటే... పైగా పెళ్ళికూడా చేసుకున్నానంటే...'

ఫర్వాలేదు మామయ్యకు నచ్చచెప్పాను.

'రోజీ... ఎంత అందమైంది? ఎంత మంచిది? నా స్కాలర్‌షిప్ సరిపోకపోతే ... తను చదువు మానేసి ఉద్యోగంలో జాయిన్ అయింది. అక్కడ నా అప్పాయింట్‌మెంటుకు ఎంతో ప్రయత్నం చేసింది.

యిప్పుడుమాత్రం? సుజీ విజ్జీల పెళ్ళికి కావాలంటే తన సేవింగ్సులో డబ్బుతీసి యిచ్చింది.

నాకోసం ఎంత కష్టపడుతూంది?

మళ్లీ నాల్గునెలల్లో అబ్బాయో అమ్మాయో

అప్పుడు తనకి చాల కష్టమవుతుంది. అవతల ఉద్యోగం, యిల్లు, పిల్లలు.

అటువంటి రోజీకి నేనేం బహుమతి యియ్యటం?

అఫ్‌కోర్సు... రెండు పట్టు చీరెలు...

యింకా... లక్ష్మి...

అవును లక్ష్మిని తీసుకునివెళ్తే రోజీకి బోలెడు భారం తగ్గుతుంది.

యింటిపనిలో సగం భారం... తగ్గుతుంది.

పిల్లల భారం పూర్తిగా లక్ష్మే చూసుకుంటుంది.

అవును. అక్కడ చాలామంది పిల్లల్ని పెంచటానికి యిళ్ళల్లో ఆయాలని పెట్టుకుంటారు...

చిన్న తనంనుండి నాతో ఆడుకున్న లక్ష్మికి...

తాయిలాలు తెచ్చినాకు కాకెంగిలి పెట్టిన లక్ష్మి.

నాకు వంట్లో బాగుండకపోతే అంకాళమ్మకి కొబ్బరికాయ మొక్కుకున్న లక్ష్మికి...

యింతకంటే నేనేం చేయలేను.

ఐయామ్ సో సారీ..."

*

**అంతే!**

శ్రీగతి పండరి

